ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025
5
అల్లూరి సీతారామరాజు

రెడ్ క్రాస్‌కు రూ.25 వేల చెక్కు అందజేత

ప్రజాశక్తి -పాడేరు : జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు మొబిలైజేషన్ డ్రైవ్ చేపట్టి పలువురుని లైఫ్ సభ్యులుగా, పేట్రన్ సభ్యులుగా చేర్పించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ సభ్యులు బొర్రా నాగరాజు రూ. 25000ల చెక్కును కలెక్టర్ కు అందజేసి పేట్రన్ సభ్యులుగా చేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అత్యధిక మందిని లైఫ్ సభ్యులుగా పేట్రన్ సభ్యులుగా చేర్పించాలని సూచిచారు. అదేవిధంగా జిల్లాలోని అధికారులు, సిబ్బంది కూడా లైఫ్ మెంబర్లుగా, పేట్రన్ సభ్యులుగా చేరాలని, రక్త దానానికి సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఎస్ గంగ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. గౌరీ శంకర్ రావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పీసా కమిటీ ఎన్నికలు

-పలువురు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎన్నిక

ప్రజాశక్తి -అరకు లోయ : మండలంలో శుక్ర వారం నిర్వహించిన పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. బస్కి పంచాయితీ గుగ్గుడు గ్రామ పీసా కమిటీ కార్యదర్శిగా పొద్దు బాలదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, ఉపాధ్యక్షుడిగా కుర్ర మర్తన్ ఎన్నికయ్యారు. బొండం పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సుంకరి ఆనంద్ రావు, బొండం పేసా కమిటీ అధ్యక్షుడిగా సుంకరి ఆనంద్. కార్యదర్శిగా బారికి శైలజ ఎన్నికయ్యారు. గద్యగుడ పీసా కమిటీ ఎన్నికల్లో శెట్టి రామారావు ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వగా, కార్య దర్శిగా పూజారి అర్జున్ లు ఎన్నికయ్యారు. గత్తరగూడ గ్రామాల్లో కూడా పిసా ఎన్నికలు జరిగాయి. గద్యగూడ, గత్తరగూడ ఎన్నికల అధికారిగా మండల విద్యాశాఖ అధికారి వి. త్రినాథ్ రావు నేతృత్వంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ కొర్ర రాధిక, దుర్య భాస్కరరావు, ఎంపిటీసీ స్వాభిలక్ష్మి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని కంద్రుం పంచాయతీ రెవెన్యూ గ్రామాల్లో శనివారం ఎన్నికల అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్రావు, స్థానిక సర్పంచ్ సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో పిసా కమిటీ ఎన్నిక నిర్వహించారు. కంద్రుము రెవిన్యూ పరిధిలో అధ్యక్షుడుగా టీ పట్నాయక్, కార్యదర్శిగా టీ.లక్ష్మణరావు బయలుగూడా రెవెన్యూ పరిధిలో ఉపధ్యక్షుడుగా ఎస్.సుబ్బారావు, కార్యదర్శిగా ఎస్ రాంబాబు, జోడిగూడ రెవెన్యూ పరిధిలో ఉపాధ్యక్షుడుగా కె ఆనందరావు, కార్యదర్శిగా కె.లైకొన్, జాకరగూడ రెవెన్యూ పరిధిలో ఉపాధ్యక్షుడిగా కే.సద్దు ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ మాజీ సర్పంచ్ కెఆనందరావు, వ్యవసాయ అధికారిని నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: మండలం మినుములురు పంచాయతీలో పీసా ఎన్నికలు సర్పంచ్ లంకెల.చిట్టమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ పిఒగా స్పెషల్ ఆఫీసర్ .మత్య లింగం హాజరయ్యారు. మినుములురు క్లస్టర్ పరిధిలో మినుములూరు, కాఫీ కాలనీ గ్రామాల నుండి ఈ ఎన్నిక జరిగింది .ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులు లింగేరి. సుందరరావు, కార్యదర్శి మినుముల మణి కంఠ పత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకు అదే పంచాయతీ సంగోడి గ్రామంలో కూడా పిసా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా పిసా కమిటీ ఎన్నికలు.

.చింతపల్లి :-మండలంలోని నిర్వహించిన 29 గ్రామ సభలకు గాను, ఆ గ్రామ సభలలో ఎన్నికలు జరిగాయని చింతపల్లి ఎంపీడీవో యు శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 17 పంచాయతీల పరిధిలోని 29 గ్రామసభలకు ఎన్నికలు నిర్వహించగా 15 గ్రామ సభలు ఏకగ్రీవం కాగా, 6 గ్రామ సభలకు పోటీ జరిగిందని, మరో 8 గ్రామ సభలలో 1/3వ వంతు ఓటర్లు లేక వాయిదా పడినట్లు ఆయన తెలిపారు. చిన్నగడ్డ, చెరుకుంపాలు, తాజంగి, రాజేంద్రపురం, ఎర్రవరం, ఎర్ర బొమ్మలు, పకాబు, బౌడ గ్రామసభలలో 1/3వ వంతు ఓటర్లు లేకపోవడంతో ఎన్నికలను వాయిదా వేయడం జరిగిందన్నారు. వాయిదా పడిన పీసా గ్రామసభలకు ఏడవ తేదీలోగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండలంలో నిర్వహించిన గ్రామ సభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, నేడు నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు సహకరించి ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియ పుష్పలత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అరకులోయలో బాలదేవ్‌కు ధ్రువపత్రాన్ని ఇస్తున్న అధికారులు

పెదబయలు:మండలంలోని రోగులు, కుమ్మరిపుట్టు క్లస్టర్ పరిధిలో పిసా ఎన్నికలు జరిగాయి. ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, రోగుల గ్రామంలో ఎన్నికల అధికారిగా స్థానిక ఈవోపీఆర్డి హాజరయ్యారు సర్పంచ్ పలాస మాధవరావు, స్థానిక ఎంపీటీసీ కిమంకరి బొంజు బాబు, స్థానిక ఉపసర్పంచ్ బొండా గంగాధరం ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఉపాధ్యక్షులు గా బొండా సన్నిబాబు, కార్యదర్శిగా గుబరి రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నికయ్యారు. గంపరాయి పంచాయతీ అల్లం పుట్టు జామ్ కూడా క్లస్టర్‌లో ఉపాధ్యక్షులుగా దొంబేరి సుబ్బారావు, కార్యదర్శిగా కొర్ర నీలకంఠం ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉబర్ నీలకంఠం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

చింతపల్లి: మండలంలోని కొత్తపాలెం పంచాయితీ ఆరు గ్రామాల్లో స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం, బెన్ని బాబు ల ఆధ్వర్యంలో శనివారం పీసా కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిగాయని ఎలక్షన్ ఆఫీసర్ పలాస ప్రసాద్ రావు తెలిపారు. ఎస్సై వెంకటేశ్వరరావు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రశాంతంగా ముగిసాయని చెప్పారు. కొత్తగా ఎన్నికైన పిసా కమిటీ ఉపాధ్యక్ష, కార్యదర్శుల పదవి కాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ఆయన తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు కిముడు కిరణ్, కార్యదర్శి సాగిన చిరంజీవిలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, బిజెపి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, ఎంపీటీసీ మఠం గణేష్ పాల్గొన్నారు.

పెదబయలులో.. సన్నిబాబుకు ధ్రువపత్రాన్ని ఇస్తున్న అధికారులు

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్‌పి పంకజ్‌కుమార్ మీనా

మిలీషియా సభ్యుడు లొంగుబాటు

ప్రజాశక్తి-చింతూరు

మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యుడు తెల్లం బుద్ర శనివారం చింతూరు ఎఎస్‌పి పంకజ్ కుమార్ మీనా సమక్షంలో లొంగిపోయారు. ఈ మేరకు వివరాలను ఎఎస్‌పి వెల్లడించారు. చత్తీస్గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, జేగురకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిమిలిపెంట గ్రామానికి చెందిన తెల్లం బుద్ర మావోయిస్టు పార్టీ జేగురుకొండ ఏసీఎం సందేశ్, ఎల్ఓసి కమాండర్ సోడే లక్మ ద్వారా 2010లో సూర్పన కూడా మిలీషియా సభ్యుడుగా చేరాడు. మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆదరణ తగ్గడం, అభివృద్ధి నిరోధక కార్యకలాపాలు, పార్టీ భావజాలంపై భ్రమలు తొలగిపోవడం, పోలీసు గస్తీ పెరగడంతో ప్రాణభయం, పోలీసుల చేపడుతున్న ప్రేరణ వంటి కార్యక్రమాలు, పోలీసుశాఖ, ఐటిడిఎ ద్వారా అభివృద్ధికి సహకారం వంటి కారణాల వల్ల లొంగిపోయినట్లు బుద్ర తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాసం పాలసీ ప్రకారం ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి రివార్డు, ప్రభుత్వం ద్వారా అన్ని పథకాలను అందజేస్తామని ఎఎస్‌పి చెప్పారు. ఈ సమావేశంలో సిఐ పి.రమేష్, ఎస్ఐ టి.దుర్గాప్రసాద్, సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ దివాకర్ పాల్గొన్నారు.

సిపిఎం నేతలపై దాడి దుర్మార్గం

- జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి:ప్రభుత్వ భూములు ఆక్రమణలు వెంటనే అరికట్టాలని మండల సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు జేష్ఠ. వెంకటరమణ, ఆర్ శ్రీను లు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం భూ స్వాములు దాడి చేయడం సమంజసం కాదని సీపీఎం జెడ్పీటీసీ దీసరి .గంగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 3న సీపీఎం మండల నాయకులు జేష్ట .వెంకటరమణ, శ్రీనులు భీంపోలు పంచాయతీ సర్యపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం 66 ప్రభుత్వ సీలింగ్ భూములను కబ్జాకు గురైన విషయం పై మండల తహశిల్దార్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారన్నారు. స్పందించిన తహసిల్దార్ విచారణ చేయాలని విఆర్ఓకి ఆదేశించారన్నారు. విఆర్ఓ విచారణ కు వెళ్లిన సమయంలో సీపీఎం నాయకులు వెళ్లారన్నారు. దీన్ని జీర్ణించుకో లేక శనివారం ఉదయం జేష్ట వెంకటరమణ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కొంతమంది బెదిరింపులకు గురి చేశారన్నారు.బైటికి లాగి విచక్షణ రహితంగా దాడి చేశారని తెలిపారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మండల కార్యదర్శి కిల్లో. మోస్య, ఆర్ శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగరాజు

పింఛన్ల పరిశీలనకు బృందాల ఏర్పాటు

ప్రజాశక్తి-పాడేరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో లబ్ధి పొందుతున్న హెల్త్ అండ్ డిజేబుల్డ్ ఫింఛన్ దారుల దృవపత్రాల పున్హ పరిశీలనను ఈ నెల ఆరవ తేదీ నుండి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ వైద్య బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ విసి హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ముందుగా లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పున్హ పరిశీలనకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కెజిహెచ్ నుండి ఇద్దరు ప్రత్యేక వైద్య నిపుణులు, స్థానిక మెడికల్ అధికారి, ఒక డిజిటల్ సహాయకులు బందం నోటీసులు అందుకున్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. నోటీసులు అందుకున్న లబ్ధిదారులు ఆ సమయానికి అందుబాటులో ఉండి వైద్య బృందానికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 76 మంది మాత్రమె హెల్త్ అండ్ డిజేబుల్డ్ ఫించను దారులు ఉన్నందున నాలుగు రోజులలో పున్హ పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఎ పిడి వి. మురళి, డిపిఒ లవరాజు, డివిజినల్ పిఎస్ కుమార్, జిజిహెచ్ మెడికల్ పర్యవేక్షకులు . విశ్వామిత్ర, డిఎంహెచ్ఓ జమాల్ భాష, పాడేరు పోలీస్ ఇన్స్పెక్టర్ డి. దీనబంధు, వర్చువల్ విధానంలో జిల్లా పరిషత్ సిఇఒ, పాడేరు ద,

కేక్ కట్ చేస్తున్న చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు

విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం చేరుకున్న 'డొంకరాయి'

ప్రజాశక్తి-సీలేరు

సీలేరు కాంప్లెక్స్ పరిధి డొంకరాయి జలవిద్యుత్తు కేంద్రం విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంది. దీంతో శనివారం జెన్కో అధికారులు, కార్మికులు కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను 2025 మార్చి 31 నాటికి 95.14 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేయాలని విద్యుత్ అథారిటీ నిర్దేశించగా, ఆ గడువుకు మూడు నెలలు ముందు 2024 డిసెంబర్ 26 నాటికి 95.14 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తిని సాధించినట్లు చెప్పారు. ఇంజనీర్లు, కార్మికులు కృషితోనే గడువుకు ముందే లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఎస్ఇ చిన్న కామేశ్వరరావు, డిఇ భాస్కర్‌రావు, ఏడిఈ చంద్రమోహన్, జెన్కో ఇంజనీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణకు

పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-రంపచోడవరం

2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో వ్యక్తిగతంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలు తెలియజేయడానికి పేర్లు నమోదు చేసుకోవాలని రంపచోడవరం విద్యుత్ శాఖ ఈఈ టి.గాబ్రియేలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 7, 8 తేదీలలో విజయవాడ నుండి, 10న కర్నూలు నుండి ఈ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజుల్లో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వ్యక్తిగతంగానూ, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారాను ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను, సూచనలను వ్యక్తిగత హాజరు ద్వారా గాని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గాని తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం విశాఖపట్నం ఎపిఇపిడిసిఎల్ రెగ్యులేటరీ అఫైర్స్ చీఫ్ జనరల్ మేనేజర్ వద్ద ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యతా క్రమంలో పిలవడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకోదలచిన వారు రంపచోడవరం విద్యుత్ డివిజనల్ కార్యాలయంలోగాని, పాడేరు సర్కిల్ కార్యాలయంలో గాని పేర్లు నమోదు చేసుకోవచ్చని ఈఈ వెల్లడించారు.

ముక్కోటి ఏకాదశి ఉత్సవ బ్యానర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విఆర్.పురం

రెండో భద్రాద్రిగా పిలువబడే మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గల శ్రీసుందర సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 10న జరుగు ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి సంబంధించిన బ్యానర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ భాస్కర్ దంపతులు రంపచోడవరంలో ఆవిష్కరించారు. అలాగే చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ఉత్సవ బ్యానర్‌ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఐటిడిఎ పిఒకు దేవీపట్నం మండలం గొందూరులోని గండి పోశమ్మ అమ్మవారి 2025 సంవత్సర కేలండర్‌ను అందజేశారు. విఆర్.పురం మండల తహసీల్దార్ సరస్వతి, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, టిడిపి నాయకులు ముత్యాల రామారావు తదితరులు ఈ ఉత్సవ బ్యానర్‌ను తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ జివి.లక్ష్మీ కుమార్, అసిస్టెంట్ మండల ఎండోమెంట్స్ ఆఫీసర్ జె.సాయిబాబు, సిబ్బంది ఎస్.వెంకన్న దొర పాల్గొన్నారు.

ఉత్సవ బేనర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్

ఆందోళన చేపడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మెనూ అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ నేతల ఆందోళన

ప్రజాశక్తి -హుకుంపేట: మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు 1 పాఠశాలలో శనివారం రాత్రి క్యారెట్, ముల్లంగి, కూరతో పాటు, రసం పెట్టాల్సి ఉండగా ఒక్క రకమైన బంగాలాదుంప పప్పుతో ఆహారం పిల్లలకు ఇస్తుండగా ఈ విషయాన్ని తెలుసుకునే ఎస్ఎఫ్ఐ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో భోజనాన్ని బోయ్ కట్ చేసి పాఠశాల ఆవరణంలోనే ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్ శ్రీను, జీవన్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుషికరమైన భోజనాలు అందించాలన్నారు. వార్డెన్లు అమలు చేయక పోవడంపై మండిపడ్డారు. మెనూ అమలు చేయని వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సక్రమంగా మెనూ అమలు చేయకపోవడంతో పిల్లలు ఆరోగ్యాలు పాడైపోతున్నాయని, దాని కారణంగా మరణాలు సంభవిస్తున్నాయని. ఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగానే. ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని వారు అన్నారు.

తూకాలను పరిశీలిస్తున్న అధికారులు

సంతల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని హుకుంపేట శనివారం వారపు సంతలో విశాఖపట్నం నుండి తూనికల విభాగంకు చెందిన అధికారులు రవికుమార్, రామారావు, రామచంద్రయ్యలు శనివారం వారపు సంతలో కాటాలను పరిశీలించారు. రిమోట్ కాటాలుగా గుర్తించి వాటిని తనిఖీ చేపట్టారు. రైతులను జరుగుతున్న మోసాలని అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం హుకుంపేట వారపు సంతల్లో దొంగ కాటాల మోసం తారాస్థాయికి చేరిందన్నారు. హుకుంపేట వారపు సంతలో కొనుగోలు చేస్తున్న దళారులు నూతన టెక్నాలజీ ఉపయోగించి కాటా కి చిప్ ఏర్పాటు చేసి దానిని రిమోట్ ద్వారా ఆపరేట్ చేసి గిరిజనుల రైతులను మోసాలకు పాల్పడుతున్నారని వారన్నారు. తనిఖీలు చేపట్టడంతో ఈ బండారం బయటపడిందని అధికారులు తెలిపారు. రిమోట్ షిప్పు కాటలను స్వాధీనం చేసి వాటిని సీజ్ చేసి కొంతమంది వ్యాపారులపై కేసు నమోదు చేయడం జరిగిందని వారు అన్నారు.

కార్మిక ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు

3ప్రజాశక్తి-రంపచోడవరం

కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయడం ద్వారానే తమ సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు అన్నారు. సిఐటియు ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా నిర్మాణ వర్క్ షాప్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ఇది చేస్తామని, అది చేస్తామంటూ ఎన్నికల సమయంలో బూటకపు హామీలతో గద్దెనెక్కిన తర్వాత పాలకులు కార్మికుల సమస్యలపై కనీస స్పందించడం లేదని విమర్శించారు. కనీస వేతనాలు పెంచడంలో మొండి చేయి చూపిస్తున్నారన్నారు. ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన కార్మికులకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని న్యాయస్థానాలు చెబుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నాయని విమర్శించారు. కార్మికులపై నిర్బంధాలతో వారి హక్కులను తుంగలో తొక్కుతున్నాయన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చి కార్మికులు పోరాడే హక్కును దూరం చేస్తున్నాయని తెలిపారు. సమస్యలు పరిష్కారానికి కార్మిక వర్గం సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, ఉపాధ్యక్షులు పుట్ట రామరాజు, బి.నిర్మల, జిల్లా నాయకులు కె.రాణి, కె.రామలక్ష్మి, కొమరం చెల్లాయమ్మ, పోడియం లక్ష్మణ్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వర్క్ షాప్‌లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-దారకొండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ హిమబిందు
- 8 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి గిరిజన గ్రామంలో వైద్య సేవలు

ప్రజాశక్తి -సీలేరు

గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డీకే హిమబిందు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పరమసింగవరం గ్రామంలో గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారంతో శనివారం వైద్యాధికారి హిమబిందు వైద్య సిబ్బందితో ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి ఆ గ్రామానికి వెళ్లి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 89 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పదిమంది జ్వర బాధితులకు రక్తపూతలు సేకరించి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి హిమబిందు మాట్లాడుతూ గ్రామంలో వైరల్ జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. జ్వర బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదన్నారు. ప్రస్తుతం వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో అతిసార, జ్వరాలు ప్రబలు తున్నాయని తెలిపారు. జ్వర బాధితులు వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. గిరిజనులు పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. మంచులో తడవకుండా, గాలి, చలి నుండి రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలింతలు, గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు సీత, మత్స్యకొండ, పారా మెడికల్ సిబ్బంది బాలకృష్ణ, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ డీకే హిమబిందు

'ఎవరి కోసం అరకు ఉత్సవం'?

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఏజెన్సీలోని ఉద్యోగ నియామకాల్లో 100శాతం గిరిజనులకు రిజర్వేషన్ కల్పించే జిఒ-3తో సహా విద్య, వైద్యం, రోడ్లు, వ్యవసాయం, తాగునీటి సమస్యలను పరిష్కరించకుండా ఎవరి కోసం అరకు ఉత్సవాలు అని ఎపి గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ ప్రశ్నించారు. పాడేరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదివాసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకపోవడం, గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకపోవడం, టూరిజం నిధులు స్థానిక పంచాయితీలకు కేటాయింపులు లేకపోవడం, డోలిమోతలతో ఆసుపత్రులకు తరలిస్తుండడం వంటి సమస్యలతో గిరిజనులు సతమతమవుతుంటే అరకు ఉత్సవాలు ఎవరి ఆనందం కోసం? అని ప్రశ్నించారు. అరకు, పాడేరు, చింతపల్లి ఆదివాసి ప్రాంతాల్లోని టూరిజం వలన ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ఆదివాసి ప్రాంతాభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజు, పాల్గొన్నారు.

కోరం లేకుంటే పీసా ఎన్నిక చెల్లదు

ప్రజాశక్తి- హుకుంపేట: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పీసా కమిటీ ఎన్నికలు నిబంధనలను ఉల్లంఘించి నిర్వహించారని ఆదివాసీ గిరిజన సంఘం నేతలు రాస్తారోకోను శనివారం చేపట్టారు. ఆదివాసీ గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సొంటేన హైమావతి, పీసా కార్యదర్శిగా పోటీ చేసిన గెమ్మెల ఆనంద్‌లు మాట్లాడుతూ, హుకుంపేట గ్రామ పీసా కమిటీ ఎన్నికల అధికారి సింహాచలం నాయుడు గిరిజనేతరులు పోటీ చేయకూడదని, ఓట్లు వేయవచ్చు అని ప్రకటించడం సరి కాదన్నారు. కోరం సరిపోకుండా ఎన్నికలు నిర్వహించడం చెలదన్నారు. గిరిజనేతరులకు పీసా కమిటీ ఎన్నికల్లో పాల్గొనటానికి అవకాశం కల్పించడం చట్ట విరుద్ధం అన్నారు. ఈ ఎన్నికలను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉప అధ్యక్షులు టి క్రిష్ణ రావు, కృష్ణమూర్తి, వార్డు మెంబర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-పాడేరు: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒక సారి పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణం,, గ్లోబల్ వార్మింగ్, వరద హెచ్చరికలు, నీటి సుద్దీకరణ, వర్షాల నిర్వహణపై ప్రదర్శనలు ఏర్పాటు చేసారని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ఫై ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో చదివిన అంశాలను ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజా రాణి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. గిరిజన విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీడారంగంలో ఆసక్తి విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ముందుగా అబ్దుల్ కలాం, సర్ సివి రామన్, అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకు ముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను ప్రదర్శించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంశాపత్రాలను అతిధుల చేతుల మీదగా అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, శేషగిరి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలేజీల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం

చింతపల్లి : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా జూనియర్ కళాశాలలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాదించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జేసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల ఆలోచన దిశగానే పాలన సాగిస్తుందని టీడీపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సియ్యారి దొన్ను ప్రారంభించారు. అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ,ఈ పథకం ద్వారా ఏడాదికి 27 కోట్లు ఖర్చు అవుతుందని ఎనిమిది లక్షలకు పైబడి విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు.విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రజల నుంచి వచ్చిన వినతులు, విజ్ఞాపన మేరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజన పథకం పెట్టాలని ఆలోచన ప్రభుత్వం దృష్టి తీసుకు వచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొర్ర పార్వతి ,పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు, జనసేన ఇన్చార్జ్ శెట్టి చిరంజీవి, నాయకురాలు కళావతి, పొండోయి తులావతి, వైస్ సర్పంచ్ నిర్మల, సోనాయి గంగా పాల్గొన్నారు

అనంతగిరి: స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రమీల ఆధ్వర్యాన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని జడ్పిటిసి దీసరి గంగరాజు, ఏటిడబ్ల్యూఓ కూడ. వెంకటరమణ, ఎం.ఇ.ఒ.కె.బాలజీ లు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దీసరి గంగరాజు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

అరకులోయలో ప్రారంభిస్తున్న దొన్నుదొర

పాడేరు :రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజన పథకంతో ఇంటర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 20 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. 2900 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. కశాశాలలో ఖాళీలను భర్తీ వేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజన సదుపాయం లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయని అన్నారు. డ్రాపౌట్లు నివారణకు, విద్యార్థులు ఉన్నత చదువులకు మధ్యాహ్నం పథకం దోహద పడుతుందన్నారు.విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మజీరావు, జన సేన నేత సంపూరి గంగులియ్య, ఎంపిపి సోనారి రత్న కుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రంపచోడవరంలో....

రంపచోడవరం:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ డివిజన్లోని ఏడు మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం కళాశాల పని దినాల్లో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పిఒ, సబ్ కలెక్టర్ భోజనాలు వడ్డించి, భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు, ఎంఇఒ ఎం.రామకృష్ణ, కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసరావు, ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం యన్.పద్మావతి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ డి.సుందర్ సింగ్ పాల్గొన్నారు.

చింతూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఐటిడిఎ ఎపిఒ జగన్నాథం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో రాజ్ కుమార్, ఇంచార్జ్ ఎంఇఒ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ నాగుల్ మీరా, జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం బాలకృష్ణ, టిడిపి కూటమి నాయకులు ఇల్లా చిన్నారెడ్డి, దాసరి చిట్టిబాబు, మడివి రాజు, రియాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రిన్సిపాల్ వి.శంకర్రావు, ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంకర్రావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాంగి దుర్జు, ఉప సర్పంచ్ కే.వల్లి ప్రసాద్, కూటమి నాయకులు బాలకృష్ణ, కె.సన్యాసిరావు, చిటికెల రాము, వనమల రాము, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు చోట్ల రోడ్డు ప్రమాదాలు

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:అరకులోయ మండలం లోతేరు పంచాయితీ తోటవలస మలుపు వద్ద అదుపు తప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లోతేరు పంచాయతీ లండిగూడ గ్రామానికి చెందిన గెమ్మెలి కాంతమ్మ, గుబ్బాయి బాబురావు, గెమ్మెలి కెసుబోలు శుక్రవారం లండిగుడ గ్రామం నుండి అరకు సంతకు వెళ్తుండగా ఈ సంఘటన చోటు చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి.
స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో స్థానిక అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు.గెమ్మెలి కాంతమ్మకు తీవ్ర గాయాలు కావడంతో కేజీహెచ్ కు తరలించారు.

అనంతగిరి:అనంతగిరి ఘాట్ రోడ్డు డమ్ముకు 5వ నెంబర్ మలుపు వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న బస్సు, స్కూటీ ఢీ కొన్న ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందారు. ఈ ఘటనలో విజయనగరం జిల్లా ఎస్ కోట గ్రామానికి చెందిన కొట్నునురు. దివాకర్ (20) బస్సు టైర్ కింద చిక్కుకొని మృత చెందాడు. పోస్టుమర్టం నిమిత్తం ఎస్ కోట ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించామని పోలీసులు పేర్కొన్నారు

కోళ్ల ఫారం దగ్ధం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని తర్లువాడ గ్రామంలో బిఆర్‌బి నాయుడు కోళ్ల ఫారంలో శుక్రవారం రాత్రి 11 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తాళ్లవలస అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో షెడ్డు పూర్తిగా కాలిపోయింది. సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

ఆత్మహత్యకు పాల్పడిన రైతు మృతి

ప్రజాశక్తి- కె.కోటపాడు : ఆర్థిక ఇబ్బందుల వలన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని మేడిచర్లకు చెందిన రైతు ఆరు రోజుల పాటు మృత్యువతో పోరాడి శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఎ.కోడూరు ఎస్సై డి.లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం... మేడిచర్ల గ్రామానికి చెందిన రొంగలి కోటేశ్వరరావు (44) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో పాటు ఇతర ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు తలెత్తడంతో డిసెంబరు నెల 28వ తేదీన తన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించి కోటేశ్వరరావు భార్య దేవి, కుమారుడు వెంటనే ఆయన్ను మండల కేంద్రంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖలో కేజీహెచ్‌కి తరలించారు. ఆ రోజు నుండి కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న కోటేశ్వరరావు ఈ నెల 3వ తేదీ రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతునికి భార్య దేవితో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

100 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -కొత్తకోట: రావికమతం ఏజెన్సీ రొచ్చు పనుకు గ్రామం నుంచి తరలిస్తున్న 100 కేజీల గంజాయిని చాకచక్యంగా పట్టుకొని ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు కొత్తకోట సిఐ జి.కోటేశ్వరరావు శనివారం సాయంత్రం తెలిపారు. ఆయన కథనం మేరకు చీమలపాడు పంచాయతీ శివారు రొచ్చు పనుకు గ్రామం నుంచి గంజాయి తరలి వెళ్తున్నట్టు ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో మాటు వేశామన్నారు. ఆటోను ఆపి తనిఖీ చేయగా రూ. 5 లక్షల విలువైన 100 కేజీల గంజాయి మూటలు లభించాయన్నారు. గంజాయితో పాటు ఆ ఆటోలో ఉన్న ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి మూడు మొబైల్ ఫోన్లు, రెండు వేలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

నిరసన తెలుపుతున్న సెవెన్‌హిల్స్ కార్మికులు

సెవెన్‌హిల్స్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికులలో కొంతమందికి కక్షపూరితంగా జీతాలు చెల్లించకపోవడాన్ని ఖండిస్తూ విశాఖ జిల్లా హాస్పిటల్, నర్సింగ్ హోమ్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం జగదాంబ జంక్షన్ నుంచి నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ ప్రధాన కార్యదర్శి వై.రాజు మాట్లాడుతూ ఎంజిఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇప్పటికే 38 మందిని విధుల్లోంచి తొలగిస్తామని ముందస్తు నోటీసులు ఇచ్చిన క్రమంలో కార్మికులు పోరాడి తమ ఉద్యోగాలను న్యాయబద్ధంగా కాపాడుకున్నారని తెలిపారు. దీనిని సహించలేని హాస్పిటల్ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన జీతాలను ఆపివేసి వారిపై కక్ష సాధింపునకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గపు చర్యలను ఖండిస్తూ జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కి ఫిర్యాదు చేయడానికి ర్యాలీగా బయలుదేరామని చెప్పారు. జెసిఎల్ వెంటనే యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పించి సదరు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. యాజమాన్యంతో మాట్లాడి జీతాలు చెల్లించేలా చూస్తామని లేబర్ ఆఫీసర్ తమకు హామీ ఇచ్చారన్నారు. సమస్య పరిష్కారంకాని పక్షంలో కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు ఎటువంటి పోరాటానికైనా వెనకాడరని రాజు హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నూకరాజు, శేఖర్, సుబ్బారావు, నర్సింగరావు పాల్గొన్నారు.

విశాఖ అభివృద్ధికి చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రధాని మోడీ విశాఖ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ కోరారు. ఈ మేరకు పలు అంశాలతో కూడిన లేఖను ప్రధానికి ఆయన రాశారు. ఆ వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. వరుసగా మూడోసారి భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఈ నెల 8న విశాఖకు మోడీ వస్తున్నారని తెలిపారు. 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా పేరొందిన విశాఖ గత దశాబ్దంలో నిర్లక్ష్యానికి గురైన నగరంగా తయారైందని లేఖలో పేర్కొన్నారు. దీనిని సరిదిద్దే బాధ్యత ప్రధానిపై ఉందని గుర్తుచేశారు. తెలుగు ప్రజలకు గర్వకారణమైన విశాఖ ఉక్కు కర్మాగారం అత్యంత కష్టకాలంలో ఉందని పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్లాంటును విక్రయించాలని నిర్ణయించుకోవడమే కాకుండా అన్ని విధాలుగా తమరి నేతృత్వంలోని ప్రభుత్వం బలహీనపరుస్తోందన్నారు. ఈ ప్లాంట్ లేకుండా రాష్ట్రం, ఈ ప్రాంతం అభివృద్ధి కాజాలదన్నారు. అందువల్ల ఈ నగరంలో దిగిన తర్వాత ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకుంటున్నట్టు ప్రకటించాలని కోరారు. వాల్తేరు డివిజన్‌తో కూడిన రైల్వే జోన్ అవసరమన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఎపి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో అమలు చేయాలన్నారు. విశాఖపట్నంలో మెట్రో రైలును పూర్తి చేయాలని ఆకాంక్షించారు. పెట్రోలియం, గిరిజన యూనివర్శిటీల నిర్మాణాన్ని సత్వరం పూర్తి చేయాలన్నారు.

సమస్యల పరిశీలన

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి స్వతంత్రనగర్, అల్లూరి సీతారామరాజునగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, పార్కులను 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా వెంకటరావు, పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్యప్రకాష్ శనివారం సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని జివిఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ మంగమ్మ తెలిపారు. రోగులకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా ఉండాలని ఆదేశించారు.

అబ్బురం..!

- నేవీ విన్యాసాలు అదుర్స్
- విశాఖ తీరం.. జన సంద్రం
- నావికుల సాహసాలకు చంద్రబాబు కితాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

తీరంలో దూసుకెళ్తున్న యుద్ధ ట్యాంకర్లు

అబ్బురం.. ఆశ్చర్యం..!. ఒక్కమాటలో చెప్పాలంటే విశాఖ ఆర్‌కె బీచ్‌లో శనివారం సాయంత్రం భారత నావికాదళం ప్రదర్శించిన విన్యాసాలు ప్రతి ఒక్కరినీ కట్టిపడేశాయంటే అతిశయోక్తికాదు. ఏటా నేవీ డే డిసెంబర్ 4 సందర్భంగా జరిగే నౌకాదళ విన్యాసాలు 2024లో ఒడిశాలో జరగ్గా వాటికి కొనసాగింపుగా 'ఆపరేషనల్ డెమో - 2025' పేరిట శనివారం చేపట్టిన విన్యాసాలు అదరహో అనిపించాయి. తూర్పు నౌకాదళ శక్తి సామర్థ్యాలకు నిలువుటద్దంగా ఈ విన్యాసాలు నిలిచాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విన్యాసాలలో 14 యుద్ధ నౌకలు, 20 విమానాలు, ఒక జలాంతర్గామి పాల్గొన్నాయి. జలాంతర్గామి ఐఎన్ఎస్ వెలా, సీకింగ్ హెలీకాప్టర్ చార్లీ, జెమిని బోట్లు, మార్కాస్ డెమో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఐఎన్ఎస్ జలస్వ, ఐఎన్ఎస్ ఐరావత్‌లు విన్యాసాలను ప్రదర్శించాయి వీటితోపాటు ఐఎన్ఎస్ ముంబయి, ఐఎన్ఎస్ కిల్తాన్, ఐఎన్ఎస్ కవరతి ద్వారా హెలికాప్టర్ ల్యాండింగ్ ఆపరేషన్ వంటివి ఆసక్తిగా సాగాయి. హెలీకాప్టర్లు ఆర్క్ నమూనాలో ఎగరడం, పి8ఐ విమానాల ద్వారా బాంబులు జారవిడువడం అబ్బుర పరిచాయి. ఐఎన్ఎస్ సావిత్రి, ఐఎన్ఎస్ సంధ్యాక్ వరుస క్రమంలో వచ్చి అలరించాయి. లేజర్, డ్రోన్ షోలు ఆకట్టుకున్నాయి. డ్రోన్ షోలో భారత చిత్రపటం, నావికా దళాలకు చెందిన విమానాలు, శివాజీ చిత్రపటంతో పాటు నేవీ చిహ్నం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చంద్రబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న నేవీ అధికారులు

రాత్రి వేళ రంగురంగుల విద్యుత్ వెలుగులతో పెద్దపెద్ద నౌకలు మిరమిట్లుగొలిపాయి. నేవీ విన్యాసాలను చంద్రబాబు ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ తదితరులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తన మనసును మైమరపించేలా విన్యాసాలు జరిగాయని కితాబిచ్చారు. నావికుల సేవలను కొనియాడారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి నేవీ ముందుకు రావాలని కోరారు. నాలెడ్జ్ సిటీగా విశాఖపట్నం నిలువనుందన్నారు.

నేవీ డే వేడుకలు సంబంధాల మెరుగుకు దోహదం

వేడుకల్లో భాగంగా తూర్పు నావికాదళ విభాగాధిపతి కమాండింగ్ ఆఫీసర్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందర్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పూర్తిగా సహకరించిందని తెలిపారు. ఈ సహకారం ఇండియన్ నేవీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు.

ఆకట్టుకున్న హెలీకాప్టర్ల విన్యాసాలు



అబ్బురపరిచిన డ్రోన్ షో

పాదయాత్రలో పాల్గొన్న సిహెచ్.నర్సింగరావు, తదితరులు

ఉక్కు రక్షణకు పాదయాత్ర

- స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి : సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - గాజువాక : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి, సొంత గనులు కేటాయించాలి, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి అన్న నినాదంతో సిఐటియు ఆధ్వర్యంలో అక్కిరెడ్డిపాలెంలో శనివారం సాయంత్రం నల్ల జెండాలు చేబూని కార్మికులు, ప్రజలు, స్థానిక మహిళలు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ మోడీ విశాఖ పర్యటన సందర్భంలోనే స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తామని ప్రకటించాలన్నారు. ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్టీల్‌ప్లాంట్ లేకపోతే గాజువాక ఎడారిగా ఉండేదన్నారు. ప్లాంట్ నిర్మాణం తర్వాతనే విశాఖ నగర రూపురేఖలు మారాయని గుర్తుచేశారు. కార్మికులు, ప్రజల పోరాటంతో నాలుగు సంవత్సరాలైనా ఉక్కు కర్మాగారంలో ఒక శాతాన్ని కూడా ప్రైవేటుపరం చేయడం మోడీ తరం కాలేదన్నారు. మూడు నెలల నుండి ఉక్కు కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. వేజ్ రివిజన్ అమలు చేయకపోవడం తగదన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్టీల్‌ప్లాంట్‌కు రూ.15 వేల కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక వనరులు, సొంత గనులు ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఉక్కు కర్మాగార చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. అక్కిరెడ్డిపాలెం వీధుల్లో పాదయాత్ర సాగింది. కార్యక్రమంలో ఎం.రాంబాబు, ఎ.లోకేశ్వరరావు, ఎం.రాజేంద్రప్రసాద్, బంగారు నాయుడు, దాసర అప్పారావు, విశాఖ డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రమణ, మూర్తి పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌ను అదానీకి కట్టబెట్టడం ఆపాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరం నడిబొడ్డునగల ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట్ సర్కిల్ ఆఫీస్ భవన సముదాయమైన విద్యుత్ శాఖ భవన్‌ను అదానీకి కట్టబెట్టే చర్యలను రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని గ్రీన్ పార్కు హోటల్‌కు ఎదురుగా విద్యుత్ శాఖ భవన్ సుమారు 2.20 ఎకరాల స్థలంలో నిర్మితమై ఉందని, విద్యుత్ శాఖ కార్యకలాపాలు దీనిలో సాగుతున్నాయని తెలిపారు. దీని విలువ సుమారు రూ.100 కోట్లకుపైగా ఉంటుందని, దీన్ని అదానీకి కట్టబెట్టడానికి టిడిపి కూటమి సిద్ధపడిందని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాలతో సహా పోర్టును అదానీకి కట్టబెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఆనాడు సిపిఎం, వామపక్షాలతో పాటు, దానిని తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. అదానీతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందాలను రద్దు చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్‌లు డిమాండ్ చేశారని గుర్తు చేశారు. నేడు అధికారం చేపట్టిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి వైసిపి బాటలోనే నడవడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. అదానీ వ్యాపారాలకు విశాఖను అడ్డాగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సోలార్ విద్యుత్తు ఒప్పందంలో రూ.1729 కోట్లును రాష్ట్ర అధినేతకు అదానీ ముడుపులు చెల్లించినట్లు బయటపడినా ఇంతవరకు టిడిపి కూటమి ప్రభుత్వం అదానీపైగానీ, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డిపైగానీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. అదానీకి టిడిపి కూటమికి ఉన్న బంధం అంత పటిష్టంగా ఉందని ఎద్దేవా చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని మొత్తం అదానీ చేతిలో పెట్టేందుకు సిద్ధపడిందని, దీనిని గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అమలుకు పూనుకుందని అన్నారు. దీని వల్ల ప్రజల మీద పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయని తెలిపారు.